W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-8-2025




03

## నారాయణపురంలో పొంగులేటి గృహప్రవేశం

### కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

కల్లూరు మండలంలోని నారాయణపురం గ్రామం గురువారం తెల్లవారుజామున ఉత్సాహభరిత వాతావరణంలో మేల్కొంది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామంలో నిర్మించిన నూతన గృహంలో గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 4.30 గంటల శుభముహూర్తం రాగానే వేదపండితుల మంత్రోచ్ఛారణలతో పవిత్ర పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.


06

## చేపల వేటకు వెళ్లి ముగ్గురు గల్లంతు

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలో విషాద సంఘటన ఒకటి చోటు చేసుకుంది. స్థానిక బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి కట్టలేరు వాగులో గల్లంతయ్యారు. మేనవోలు వంతెన సమీపంలో గురువారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది.


04

## ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఆయుర్వేద, యునానీ, హెూమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు



02

### ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి

**సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి**


సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం, మహా


06

## పాలేరు విద్యాభివృద్ధికి 470 కోట్లు

పాలేరు నియోజకవర్గంలో విద్యా రంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. "పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


03

## అంగన్వాడి కేంద్రాలకు కార్పొరేట్ రూపం

నగరంలోని అంగన్వాడి కేంద్రాలు ఇకపై కార్పొరేట్ స్థాయి ప్లే స్కూళ్ల వాతావరణాన్ని పొందబోతున్నాయి. పిల్లల అభివృద్ధి, ఆరోగ్యం, విద్యా వాతావరణాన్ని మెరుగుపరచే దిశగా ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య విప్లవాత్మక చర్యలు ప్రారంభించారు.

# యువజన కాంగ్రెస్ నాయకులు అడప అనిల్ చౌదరి పర్యటన

**తల్లాడ, జులై, 31 (మహా ):** తల్లాడ మండలం, తెలగవరం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న విషయన్ని అడప అనిల్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వారాల అజయ్ నీ పరామర్శించడానికీ వచ్చిన అడపా అనిల్ చౌదరి ఇందులో పాల్గొన్న తోట శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది

**ఖమ్మం, మహా:** తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల్లో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా.. గురువారం మూడు అంశాలపై ప్రశ్నించారు. జాతీయ రహదారులతో పాటు.. ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై ) కనెక్షన్లు, సూక్ష్మ మరియు మధ్యస్థ పరిశ్రమల మూసివేతకు కారణాలపై ప్రశ్నించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరండ్లజే లు వేరువేరుగా లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చారు.



## మీనవోలు కట్లేరులో ముగ్గురు గల్లంతు

**ఎర్రుపాలెం, జులై 31, మహా :** మండలంలోని మీనవోలు రెవెన్యూ పరిధిలో కట్లేరులో బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యారు. గల్లంతు అయిన వారి వివరాలు బాధవత్ రాజు(55), భూక్యా కోటి (46), సాయి (25)అనేవారు అని గ్రామస్తులు తెలియజేశారు. ఘటన స్థలానికి ఎర్రుపాలెం తహసిల్దార్ ఉషా శారద, ఎర్రుపాలెం ఎస్సై రమేష్ లు చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కు కృషి చేయాలి

**నేలకొండపల్లి, జూలై 31 మహా :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రం లోని ఎస్సీ, బీసీ కాలనీ పాఠశాల ప్రమాదకరంగా ఉండటంతో గతేడాది నవంబర్ లో సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ అదనపు కలెక్టర్ పి.శ్రీజ దృష్టి కి తీసుకెళ్లారు. విద్యార్థులకు ప్రమాదం పొంచీ ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. స్పందించి రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు పాఠశాల మరమ్మతుల అనంతరం తిరిగి బుధవారం ఎంపీడీఓ చేతుల మీదుగా పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య ను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావుపంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. రమేష్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తొర్తి సురేష్, చీనా, యం.వీరబాబు, ఆన్ఆద్మీ పార్టీ జిల్లా స్వర్ణ సుబ్బారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సోసైటీ గోదాములో ఎరువుల తనిఖీ

**కూసుమంచి, జులై 31, మహా:** కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, పెరికసింగారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఉదయం 7 గంటల నుండి ఎరువులను పంపిణీ చేయాలని సూచించారు . ఎరువుల విక్రయాన్ని పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని, రైతు వారీగా యూరియా విక్రయాలను రిజిస్టర్లో నమోదు చేయాలని , రైతులకు కనపడే విధంగా ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ స్టాక్ బోర్డును ప్రతిరోజూ ప్రదర్శించాలని తెలియజేశారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

### సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31 (మహా):** సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయమని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్థకత చేకూరుతుందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌరసరఫరాల అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు.



## సింగరేణి ఓసిలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31 (మహా):** సింగరేణి ఓసీలో త్వరలోనే ప్రారంభం కానున్న ఓబీ పనులలో స్థానికులకే మొదటి ప్రార్ధన ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు .సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సి ఎస్ ఆర్ పాలసీ కింద నిబంధనల ప్రకారం కంపెనీ చట్టం ప్రకారం 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చే విధంగా అవకాశాలున్నప్పటికీ మధ్య దళారులతో సౌదా కంపెనీ వారు గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని సౌదా కంపెనీని డిమాండ్ చేశారు. ఓసి పనుల్లో శ్రమకు తగ్గ ఫలితం ఇచ్చే విధంగా వేతనాలు పెంచి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి పనులు జరుగుతున్న క్రమంలో బాంబ్ బ్లాస్టింగ్ చేస్తున్నప్పుడు స్థానికంగా ఉన్న ఇల్లు పగుళ్లు వచ్చి ఇంట్లో నివాసం ఉంటున్న ప్రజలపై పెచ్చులు పడి ప్రమాదం వాటిల్లుతున్నాయన్నారు. వాటన్నిటికీ మరమ్మత్తులు చేపించి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అట్టి గ్రామాలను అభివృద్ధి చేయాలని మధు డిమాండ్ చేశారు . స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో అవకతవకలు జరిగితే చూస్తూ ఊరుకోమని స్థానిక యువకుల్ని ఏకం చేసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ సిఐటి నాయకులు ప్రమోద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
1-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# నారాయణపురంలో కొత్త వెలుగు

**కల్లూరు, మహా:** మండలంలోని నారాయణపురం గ్రామం గురువారం తెల్లవారుజామున ఉత్సాహభరిత వాతావరణంలో మేల్కొంది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామంలో నిర్మించిన నూతన గృహంలో గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 4.30 గంటల శుభముహూర్తం రాగానే వేదపండితుల మంత్రోచ్చారణలతో పవిత్ర పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. యజ్ఞవేదిక ముందు వెలిగిన పవిత్ర జ్యోతి, కొత్త ఇంటి గోడలపై అలంకరించిన తోరణాలు గ్రామానికి పండుగ వాతావరణం తెచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస రెడ్డి తన సతీమణి మాధురి, తల్లి స్వరాజ్యం, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శ్రీలక్ష్మి దంపతులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. గ్రామమంతా ఆనందోత్సాహాలతో నిండిపోయింది. పెద్దలు, బంధువులు, స్నేహితులు, స్థానికులు



హాజరై మంత్రి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గృహ గడప దాటిన క్షణంలో గ్రామమంతా హర్షధ్వానాలతో మార్మోగింది. ఈ గృహప్రవేశం కేవలం ఒక శుభకార్యం మాత్రమే కాకుండా, నారాయణపురం ప్రజలకు గర్వకారణం, స్వగృహ గౌరవంగా నిలిచింది. గ్రామ సాక్షిగా బంధుత్వం, ఆప్యాయత, ఆనందం కలసిన ఆ క్షణాలు చిరస్మరణీయమయ్యాయి.

## ఆయిల్ పామ్ సాగుతో మంచి లాభం



**కూసుమంచి, జులై 31, మహా:** ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల రైతులకు మరింతా ఆదాయం వస్తుందని మాదాపురం గ్రామానికి చెందిన రైతు ముర్తాల కోటి రెడ్డి తెలిపారు. మునిగేపల్లి రెవెన్యూ గ్రామ కోటిరెడ్డి తన ఇరవై ఎకరాల ఆయిల్ ఫామ్ పంట సాగు చేయగా, గురువారం ఆ పంటలను జీళ్ళచెరువు ఏఈవో రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ మెలకువలు, కూలీల కొరత, అధిక పెట్టుబడులు, సమయపాలన లోపాలను అధిగమించడానికి రైతులు ఆయిల్ ఫామ్ పంటను వేసుసుకోవడం చాలా ఉత్తమమని తెలిపారు. తనకు ఎకరానికి పది టన్నుల చొప్పున ప్రతి ఏడాది పంట దిగుబడి వస్తుందన్నారు. కనీసం 5 ఎకరాల పైన ఉన్న రైతులు అందరూ కూడా ఆలోచన చేసి ఆయిల్ ఫామ్ సాగు చేస్తే రైతుకి పదివేల రూపాయల చొప్పున టన్నుకు ఉన్నా కూడా రైతుకి పెట్టుబడి పోను ఎకరానికి నికరంగా లక్ష రూపాయల వరకు మిగులుతాయన్నారు. కాబట్టి అధిక శ్రమ లేకుండా, అధిక ఆదాయాన్ని కేవలం ఆయిల్ ఫామ్ సాగు ద్వారా పొందవచ్చుని రైతు సోదరులందరికీ సూచించడం జరిగింది. తాను ప్రణాళిక ప్రకారంగా ఆల్పాం పంటను సాగు చేస్తూ ఆనందంగా ఉన్నానని తెలియజేశారు. కావున వ్యవసాయ శాఖ ద్వారా కోటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## బిసి బిల్లు సాధన కోసం నిరాహార దీక్ష




**ఖమ్మం అర్బన్, మహా:** బిసి బిల్లు సాధన కోసం ఆగష్టు 4,5,6,7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్సి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 72 గంటల పాటు నిరాహారదీక్ష చేపడుతున్నట్లు యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని బిసిలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిసి బిల్లు కోసం కవిత నేతృత్వంలో అంతా ఐక్యమై ఉద్యమించనున్నట్లు తెలిపారు. కవితక్క పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆర్డినెన్స్ తెచ్చినట్లు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింల శాతం ఎంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో బిల్లు తెచ్చి కేంద్రంలో బిజెపితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కలిసి డ్రామాలాడుతోందన్నారు. బిసిలోని ఉపకులాల వృధ్య తగాదా పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.



## అంగన్వాడి కేంద్రాలకు కార్పొరేట్ రూపం

**ఖమ్మం, మహా:** నగరంలోని అంగన్వాడి కేంద్రాలు ఇకపై కార్పొరేట్ స్థాయి ప్లే స్కూళ్ల వాతావరణాన్ని పొందబోతున్నాయి. పిల్లల అభివృద్ధి, ఆరోగ్యం, విద్యా వాతావరణాన్ని మెరుగుపరచే దిశగా ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య విప్లవాత్మక చర్యలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గురువారం 6వ డివిజన్ పరిధిలోని రస్తోజి నగర్ అంగన్వాడి కేంద్రాన్ని కమిషనర్ స్వయంగా సందర్శించారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన రంగురంగుల వాల్ పెయింటింగ్స్, ఆధునిక ఆటపాట సామగ్రి, భద్రతా పరంగా తీసుకున్న చర్యలు ఆయనను ఆకట్టుకున్నాయి. ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన, ఉపాధ్యాయులతో సమావేశమై పాఠ్య విధానాలు, ఆహార పంపిణీ వ్యవస్థ, పిల్లల వయోవికాసం, సంస్కారాలబోధనపై విపులంగా చర్చించారు.

## స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో దంత వైద్య శిబిరం

**ఖమ్మం సిటీ, మహా:** స్థానిక స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం పాఠశాల చిన్నారులకు దంత వైద్య శిబిరం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులకు వారి దంతాలను వైద్యులకు క్షుణ్ణంగా పరిశీలించి దంత సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. స్థానిక మమత దంత వైద్య కళాశాల వైద్యులు పాఠశాల చిన్నారుల పళ్ళు వరుసలను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అవసరమైన వారికి వైద్యులు చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు చిన్నారులకు పలు దంత సలహాలను తెలియజేశారు. చాక్లెట్లు, రంగురంగుల తినుబండారాలను తినడం వలన దంతాలకు హాని జరుగుతుందని తెలిపారు.

## నిధులు విడుదల కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి

**ఖమ్మం అర్బన్, మహా:** గోదావరి జలాలు పాలేరు రిజర్వాయర్ అనుసంధానం కోసం దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి వర్గం సవరించిన అంచనాల ఆమోదం తోపాటు నిధులు విడుదల కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఖమ్మం అర్బన్ రైతు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 2916 లో రూ 13,0057 కోట్ల రూపాయలు అంచనా తో సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం చేయడం జరిగింది అని నేడు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి 19,325 కోట్ల రూపాయలు ఖర్చు అంచనా పెంచి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది అని , నిధులు మాత్రం 2025-26 బడ్జెట్లో కేటాయింపులు 665 కోట్ల రూపాయలు మాత్రమే అని అన్నారు, పెంచిన అంచనా 6,268 కోట్ల రూపాయలు అని, కేటాయింపులు కి, పెరిగిన ఖర్చు అంచనా కి భూమికి , ఆకాశం కు మధ్య ఉన్న దూరం అంతా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, అర్బన్ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎర్రబోయిన గోవిందరావు, వెంకయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది మరియు లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు.

## ఉపాధి పనుల 16 విడత సామాజిక తనిఖీలు

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం మండల వ్యాప్తంగా 36 గ్రామ పంచాయతీ లలో 2024- 25 ఆర్థిక సంవత్సరం లో చేపట్టిన ఉపాధి హామీ పనులను నిర్వహించిన 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక ను జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. రవినిర్వహించారు ఈ తనిఖీలలో కొన్ని పొరపాట్లు జరిగినట్టు నిర్ధారించారు ప్రజా వేదిక తనిఖీలలో అన్ని పంచాయతీలలో రికవరీ మొత్తం 1,23,000 పెనాల్టీలు 54000 వేల రూపాయలు బయటపడ్డాయి చిన్నచిన్న పొరపాట్లు కావడంతో మరోసారి ఈ పొరపాట్లు చేయొద్దంటూ సరిచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్ సాట్ డైరెక్టర్ నిర్మల ఎస్టియం వేణు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ అనూష స్టేట్ రిసోర్స్ పర్సన్ లు రాజశేఖర్, సుశీల, క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్ అదనపు కార్యక్రమా అధికారి కాలంగి శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు క్షేత్ర సహాయకులు సాంకేతిక సహాయకులు, ఉపాధి వేతన దారులు, గ్రామస్తులు మేటు లు హాజరైనారు.



## బాల కార్మికులుగా ఎవరు మిగిలిపోవద్దు

**ఖమ్మం అర్బన్, మహా:** ఆడుతూ పాడుతూ చదువుకో వాల్సిన వయసులో వివిధ కారణాలతో బాల కార్మికులుగా మగ్గిపోతు న్నారని బాలలు ఎవరూ కూడా బాల కార్మికులుగా మిగిలిపోవద్దని ఆపరేషన్ ముస్కాన్ 11 టౌన్ టీం



ఇన్చార్జ్ ఎస్సై రామారావు పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వంద మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆరు వేల రూపాయల విలువైన రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపడుతుందని ప్రజలందరూ కూడా ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వరా?

**భద్రాద్రి కొత్తగూడెం, జులై 31(మహా):** సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను తక్షణమే అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ డిమాండ్ చేస్తుందని నాయకులు




పేర్కొన్నారు. గురువారం రుద్రంపూర్ సిఎస్పిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఫిట్ సెక్రటరీ నర్సింగరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి వేజ్ బోర్డు సభ్యులు పి.మాధవ నాయక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్.పవన్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

## తల్లాడ మండలంలో సొసైటీల తనిఖీ

**తల్లాడ, జులై 31 ( మహా):** తల్లాడ మండల పరిధిలోని పరిధిలోని గంగదేవిపాడు, తల్లాడ ప్రాథమిక వ్యవసాయం సహకార పరపతి సంఘంలో యూరియా అమ్మకాలను జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ తో కలిసి గురువారం తనిఖీ చేశారు. సొసైటీ ల పరిధిలో గల యూరియా నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను , స్టాక్ బోర్డుల ను మరియు అమ్మకాలకు సంబంధించిన బిల్ బుక్స్ ను పరిశీలించారు. యూరియా ప్రతి ఒక్క రైతుకి అందే విధంగా సమయానుసారంగా రైతులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ జరిగేల చూడాలని ఆదేశించారు. రైతులు తో మాట్లాడుతూ దశల వారీగా సరిపడా యూరియా అందుబాటులో ఉంటుంది అని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అవసరం అయినంత మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎ ఈ ఓ లు హసీనా, మాధవి,మురళి, శివకుమాం రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి ప్రభుత్వ హైస్కూల్ లో తెలుగు ఉపాధ్యాయునిగా చేస్తున్న మందా బాబురావు ఘనంగా ఘనంగా పదవి విరమణ పొందారు గత 32



సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసిన మందా బాబురావు విరమణ పొందారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం మోహన్ రావు ఉపాధ్యాయులు మసూద్ అలీ రంగారావు సురేష్ చందర్ సింగ్ స్వరూప రాణి సీతమ్మ భారతి పద్మావతి రజిత దేవి పుష్పావతి శేఖర్ శేషగిరి కోటేశ్వరరావు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు

**ఖమ్మం, మహా:** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఆయుర్వేద, యునానీ, హోమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి. సేవలు, మందుల అందుబాటు, సూచిక బోర్డు, వైద్య సేవలు, ల్యాబ్ రికార్డ్, మెడికల్ ఫార్మసి, ప్రసూతి కాన్పుల గది, ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు. డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గర్భిణీల కాన్పుల గదిలో కావాల్సిన వైద్య పరికరాలు అందుబాటులో





ఉన్నాయా అని పరిశీలించి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వైద్యాధికారులు డా. సాయికుమార్, డా. లక్ష్మిలోహిత, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలు గురువారం ముమ్మరంగా సాగాయి. కారేపల్లి, శాంతినగర్ గ్రామాల్లో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలలో కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గన్నారు. కారేపల్లిలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ పాల్గొని మాట్లాడారు. పేదల కలల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇల్లు నిర్మాణం చేసుకుంటున్న పేదలకు ఇబ్బందులు లేకుండా వెంటనే బిల్లులు మంజూరు అవుతున్నాయని దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదలందరికి విడుతల వారిగా ఇండ్లు ఇవ్వటమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇండ్లతో పాటు ప్రజలకిచ్చిన హామీలపై మాట తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెసునాయకులు పొలగాని శ్రీనివాస్, ఎండీ.హనీఫ్, నాగండ్ల జగన్, గుండ్ల జగన్నాధం, అజ్మీర ఈర్య, వాంకుడోత్ నరేష్, వాంకుడోత్ భద్యా, పులి వెంకన్న, ఉప్పునూరి పరమేష్రెడ్డి, హన్మకొండ సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేఓసి లో ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ పదవీ విరమణ

**టేకులపల్లి - మహా :** కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన కాలే పుల్లయ్య నీ పూలమాల శాలువులతో సన్మానించిన ఎలక్ట్రికల్ సిబ్బంది ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఫోర్ మెన్లు భూక్యా నాగేశ్వరావు, బుడిగే వెంకటరమణ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గా భద్రత కోయదంపేట్ క్యాస్ట్ కు చేసిన సేవలను కొనియాడారు క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెలిగి కార్మికులందరూ మనలను పొందారనీ అన్నారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్లు గుగులోతు బాసు ఆర్నే చారి ఈర్ల రమేష్ కోరి పెల్లి నాగేశ్వరరావు బద్రు మోహన్ సంతోష్ రాజశేఖర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు



FOLLOW: @ANNTELUGU
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రఘు నాథపాలెం మండలం వర ప్రదాయిని





**ఖమ్మం, మహా:** సారవంతమైన భూములు రెక్కల కష్టం చేసే రైతులు.కానీ సాగునీరు కలగా మారింది. దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేసి రైతాంగం తలరాత మార్చాలని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. గిరిజనుల భూములను సస్య శ్యామలం చేసేలా రఘునాథపాలెం మండలం వర ప్రధాయనిగా మారింది మంచ కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్. రఘునాథ పాలెం మండలం. ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న ఈ మండలం ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉంది. అక్కడ భూములు సారవంత మైనవే కాదు ఖరీదైన భూములు. ఎకరం యాభై లక్షల నుంచి కోటి దాకా ధరలు ఉన్నాయి.సాగు నీటి వసతి లేక పోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఉద్యాన పంటలకు బాగా అనువైన భూములు కావడంతో ఖరీదు ఎక్కువ. గిరిజనులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సాగు నీటి కష్టాలు. దశాబ్దాలుగా సాగు నీటి కోసం ఎదురు చూపులు. ఇలాంటి తరుణంలో ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన తుమ్మల ఎన్నికల ప్రచారంలో సాగు నీటి కలను సాకారం చేసేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తెస్తానని తుమ్మల వాగ్దానం చేశారు.రేవంత్ సర్కార్ కొలువు తీరడంతో ఇచ్చిన మాట నిలుపుకున్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రఘునాథ పాలెం మండలం భూములకు పక్కనే సాగర్ కెనాల్ ఉన్నా మరోపక్క మున్నేరు ఉన్నా సాగు నీటి వసతికి అనేక ఆటంకాలు. భౌగోళికం గా భూములు కాలువ ఏరు కంటే ఎత్తుగా ఉండటంతో సాగు నీరు అందని దుస్థితి. ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే గా తుమ్మల ఎన్నికవ్వడం మంత్రి వర్గంలో ఉండడంతో తన సొంత నియోజక వర్గంలో రైతాంగం సాగు నీటి కలను సాకారం చేయాలని పట్టుదలతో తుమ్మల స్వయంగా రూపకల్పన చేసారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, నాగార్జున సాగర్ మేజర్ కెనాల్ పై వెంకటాయపాలెం డీఫ్ కట్ వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి సాగు నీళ్ళను లిఫ్ట్ చేయడానికి రూపకల్పన చేసారు. పంప్ హౌస్ వద్ద లిఫ్ట్ చేసిన నీళ్లు పైప్ లైన్ ద్వారా మంచుకొండ దేవర బోడు గుట్ట పై నిర్మాణం చేసిన డెలివరీ సిస్టర్న్ కు చేరుతాయి. సాగర్ కెనాల్ నుంచి 38 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తే పైప్ లైన్ ద్వారా 9 కిలో మీటర్లు దూరంలో ఉన్న డెలివరీ సిస్టర్న్ కు చేరతాయి. అక్కడ నుంచి 36 చెరువులకు నీరు పైప్ లైన్లు ద్వారా చేరుతాయి.ఆరు సెగ్మెంట్ లుగా చెరువులను విడతల వారీగా నింపుతారు.మొత్తం పైప్ లైన్లు 35 కిలో మీటర్లు నిడివితో ఉన్నాయి.డెలివరీ సిస్టర్న్ నుంచి చెరువులకు గ్రావిటీ తో నీళ్ళు చేరతాయి.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు నిరంతరం పరిశీలన చేస్తున్న మంత్రి తుమ్మ మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను మంత్రి తుమ్మల నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.పంప్ హౌస్ పనులు పైప్ లైన్ పనులు క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పలుమార్లు పరిశీలన చేసారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వల్ల రఘునాథ పాలెం మండలం సస్య శ్యామలం అవ్వడం తో పాటు, చెరువుల్లో సమృద్ధిగా నీరు నిలవ ఉంటే చుట్టు పక్కల భూగర్భ జలాలు పెరుగుతాయి.దాంతో బోరు బావులుతో సాగు చేసే రైతాంగం కు కష్టాలు తీరినట్లే. చెరువుల్లో నీరు నిండుగా ఉంటే చేపలు పెరగడం తో మత్స్య కారులకు ఉపాధి కలుగుతుంది.చెరువుల్లో నీరు నిండుగా ఉండటం వల్ల కుల వృత్తులు వారికి ఉపాది అవకాశాలతో పాటు జీవ వైవిధ్యం తో పల్లెలు పచ్చగా మారతాయి.మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు కింద ఎక్కువగా గిరిజనులు ఉన్నారు. దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ మంత్రి తుమ్మల సీఎం రేవంత్ అపర భగీరథులు గా నిలిచారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

## విద్యుద్ఘాతంతో మహిళ మృతి



**కారేపల్లి, మహా :** విద్యుద్ఘాతంతో మహిళ మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వనాథపల్లికి చెందిన బొగ్గారపు సరస్వతి(53) ఇంటి రేకుల పందిరిలో కట్టిన జీ వైరు దండెంపై ఆరవేసిన దుస్తులను తీస్తుండగా జీ వైరుకు విద్యుత్ ప్రసరించి విద్యుద్ఘాతంకు గురైంది. షాకు తగిలిన వెంటనే దస్తులను గట్టిగా లాగటంతో జీవైరు ఆవైరు మెడకు చుట్టుకుని తప్పించుకోలేక కుప్పకూలింది. దీనిని గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే విద్యుత్ ప్రసరణ ను నిలిపి వేసి చూడగా అప్పటికే సరస్వతి మృతి చెందింది. మృతురాలికి భర్త బొగ్గారపు కిషన్ రావు, కుమారుడు ఉన్నారు.

## అయిల్ ఫాంతో అధిక లాభాలు



**కారేపల్లి, మహా :** అయిల్ ఫాం ఇతర వ్యవసాయ పంటలతో పోలిస్తే, అన్ని విధాల లాభదాయకమని ఖమ్మం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ అన్నారు. గురువారం సింగరేణి మండలంలోని చీమలపాడులో రైతు పోతుల వెంకటేశ్వర్లు ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 ఏండ్లు ఆదాయాన్ని ఇచ్చే పంట అని అన్నారు. కోతులు, ప్రకృతి వైపరీత్యాల నుండి హాని తక్కువతో పాటు చీడ పీడలు తక్కువగా ఆశిస్తాయన్నారు. అయిల్ ఫాం మార్కెటింగ్ సౌకర్యం ఉందన్నారు. ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె రికవరీ పర్సంటేజ్ ప్రకారం ధరను రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ఉద్యాన అధికారి ఆకుల వేణు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన తహసీల్దార్

**కారేపల్లి, మహా:** కారేపల్లి మోడల్ స్కూల్ ను తహసీల్దార్ అనంతుల రమేష్ గురువారం సందర్శించారు. మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న మహిళ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతోమాట్లాడారు. భోజనం నాణ్యతను పరిక్షించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. వసతి గృహంలో సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఎలాంటి సమస్య వచ్చిన తెలియజేయాలని, దానిని ప్రభుత్వం ద్వారా పరిష్కానికి కృషి చేద్దామని హామీ ఇచ్చారు.

## పలు పాఠశాలను సందర్శించిన అధికారులు



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండల పరిధిలోని తవిసిబోడులోని ఏకలవ్య మోడల్ స్కూల్ ను ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, సందర్శించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతను పరీక్షించారు. పాఠశాలలోని నిల్వ ఉన్న సరుకులు, కిచెన్ రూమ్, మరుగుదొడ్లు, పరిసరాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అందుతున్న వసతులు, బోధన తీరుపై విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించారు. కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తున్న ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రతిభవంతులను తీర్చిదిద్దనుందని ఆశాభావం వ్యక్త చేశారు. పాఠశాలలో వసతులు, పారిశుధ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో వెంట ప్రిన్సిపాల్ ప్రశాంత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ హరీష్, రంజిత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్, కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.

## అక్టోబర్ నెల కల్లా 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి కావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జులై 31 (మహా):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ల పనులు వచ్చే అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయాలని, టెండర్ పనులు ఖరారైన మరో 137 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించి ఏడాదిలోగా పూర్తిచేయాలని, తద్వారా మొత్తం 504 మెగావాట్ల సోలార్ సామర్థ్యం సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ అధికారులను ఆదేశించారు. గురువారం సింగరేణి భవన్లో సింగరేణి చేపట్టిన సోలార్ పవర్ మరియు ఇతర వ్యాపార విస్తరణ చర్యలపైన లోతుగా సమీక్షించారు. సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని, లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏజెన్సీలను, పర్యవేక్షక అధికారులను ఆయన హెచ్చరించారు. సింగరేణి సంస్థ రామగుండంలో చేపట్టనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలపై సానుకూల నివేదిక వచ్చిన నేపథ్యంలో, ప్లాంటు నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల చర్యలు అతివేగంగా పూర్తి చేయాలని కోరారు.



## ఫిరాయింపులపై సుప్రీం తీర్పును స్వాగతిస్తాం: ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం, మహా:** పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ 3 మాసాలలోగా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు.
సుప్రీంకోర్టు ఈరోజు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అత్యున్నత న్యాయస్థానం తీర్పును అనుసరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద కుమార్ చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు. ఒకపార్టీ బీ-ఫారంపై గెలిచిన చట్టసభల ప్రతినిధులు ఇంకో పార్టీలోకి ఫిరాయించిన సందర్భాల్లో వారికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సంవత్సరాల పాటు నాన్చడాన్ని న్యాయమూర్తులు తప్పుబడుతూ, త్వరితగతిన నిర్ణయం తీసుకోవలసిందిగా ఆదేశాలి వ్వడం ఆహ్వానించదగినదని ఎంపీ వద్దిరాజు అన్నారు.

## నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతులు జారీ

**ఖమ్మం,మహా:** పారదర్శకంగా నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను గూగుల్ ఎర్త్ వినియోగిస్తూ కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.

# చేపల వేటకు వెళ్లి ముగ్గురు గల్లంతు



**ఎర్రుపాలెం, మహా:** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలో విషాద సంఘటన ఒకటి చోటు చేసుకుంది. స్థానిక బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి కట్టలేరు వాగులో గల్లంతయ్యారు. మేనవోలు వంతెన సమీపంలో గురువారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. వేటకు వెళ్లిన తొమ్మిది మందిలో ముగ్గురు లోతైన ప్రవాహంలో చిక్కుకొని నీటిలో మునిగిపోయారు. మిగిలినవారు వారిని రక్షించేందుకు ఎంతగా ప్రయత్నించినా నిష్ఫలమయ్యారు. చిక్కుకుపోయిన వారు ధారావత్ రాజు (55), భూక్యా కోటి (46), భూక్యా సాయి (25)లుగా గుర్తించబడ్డారు. ముగ్గురూ ఒకే గ్రామానికి చెందినవారు. చేపల వేట వారికో జీవనాధారం. ప్రతిరోజూ వాగు పరిధిలో వేటకు వెళ్లే వీరు, వాగులో నీటి ప్రవాహం పెరిగిన సంగతి గ్రహించకుండానే లోతు ప్రాంతంలోకి అడుగుపెట్టారు. ఈత రాకపోవటంతో బయటపడలేక నీటిలో మునిగిపోయారు. తెలిసిన వెంటనే తహసిల్దార్ ఎం.ఉషా శారద, ఎర్రుపాలెం సీఐ మధు, ఎస్ఐ రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు. కానీ వాగులో ప్రవాహం అధికంగా ఉండటంతో గజ ఈతగాళ్లు కూడా తీవ్రంగా శ్రమిస్తున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత రంగంలోకి దిగిన 25 మంది సభ్యులతో కూడిన ఎన్డీఆర్ఎఫ్ బృందం గల్లంతైన వారి కోసం మెనవోలు వంతెన పరిసరాల్లో గాలింపు చేపట్టింది. వరద ఉద్ధృతి వల్ల నీటి మట్టం పెరిగిన నేపథ్యంలో గాలింపు చర్యలు సవాలుగా మారాయి. ప్రత్యేకమైన పరికరాలతో వారు పనిచేస్తున్నా ఇప్పటి వరకు గల్లంతైన వ్యక్తుల ఆచూకీ లభించలేదు. ఘటన స్థలాన్ని చూసేందుకు వచ్చిన గ్రామస్థుల కళ్లల్లో దిగులే కనిపించింది. "ఉదయం చిరునవ్వుతో వెళ్లిన మా వారిని సాయంత్రానికి కనుగొనలేక పోతున్నాం," అంటూ కుటుంబ సభ్యులు విలపించారు. పలువురు గ్రామస్థులు, మత్స్యకారులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయం చేస్తున్నారు. వర్షాల ప్రభావంతో కట్టలేరు వాగులో ప్రవాహం కొనసాగుతుండగా, స్థానికులు అధికార యంత్రాంగానికి విన్నవనలు చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా మత్స్యకారులకు వేటకు ముందు హెచ్చరికలు ఇవ్వాలంటూ కోరుతున్నారు. నదిలో రహదారి సమీపంలో బోర్డులు, హెచ్చరికలు ఏర్పాటు చేయాలంటూ పలు వర్గాలు డిమాండ్ చేస్తున్నారు. రాత్రిపూట గాలింపు కొనసాగించాలా లేకపోతే వెలుతురు వచ్చిన తర్వాత మరింత శ్రమించాలా అనే అంశంపై అధికారులు సమాలోచన జరుపుతున్నారు. "నీటి ప్రవాహం తగ్గిన వెంటనే మరింత వేగంగా చర్యలు చేపడతాం," అని రెవెన్యూ అధికారులు తెలిపారు.

# పాలేరు విద్యాభివృద్ధికి 470 కోట్లు



**కూసుమంచి, మహా :** పాలేరు నియోజకవర్గంలో విద్యా రంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. "పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు%ొ% వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. "ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం ప్రారంభిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది" అని మంత్రి అన్నారు. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. "పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదు. గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినిలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినిలకు కూడా సైకిళ్లు అందిస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. "పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయి" అని ఆయన స్పష్టం చేశారు. "గడచిన 18 నెలల్లో పాలేరు నియోజకవర్గానికి 470 కోట్ల రూపాయల నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాం. ఐటీఐ, నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకం తెస్తాయి. చదువు అందరికీ చేరేలా ప్రభుత్వ కృషి కొనసాగుతుంది" అని మంత్రి వివరించారు. "ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటాను. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు. "పూర్వ ప్రభుత్వ పరిపాలన వల్లే ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుని, ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక ఆభరణంగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంది" అని మంత్రి వ్యాఖ్యానించారు.

## గుండ్ల రాకేష్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**తల్లాడ, జులై, 31,( మహా):** షటిల్ ఆడుతూ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిన తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ కుటుంబాన్ని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. గురువారం రాకేష్ దశదిన కర్మ తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు దంపతులను ఆయన ఓదార్చారు.



ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. అనంతరం రాకేష్ ను ఖననం చేసిన ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు జివిఆర్, నాయకుడు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పెరిక నాగేశ్వరరావు, గుండ్ల నాగయ్య, కోడూరు వీర కృష్ణ, రఘు తదితరులు ఉన్నారు.

## రాకేష్‌కి నివాళులర్పించిన తల్లాడ మండల టీ సీ సీ అధ్యక్షులు. బ్రదర్ ఇశ్రాయేలు

**తల్లాడ, జులై, 31 (మహా ):** తల్లాడ మండల వాస్తవ్యులు(గుండ్ల వెంకటేశ్వర్లు మాజీ ఉప సర్పంచ్) చిన్న కుమారుడు గుండ్ల రాకేష్ ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన విషయం విధితమే. ఈరోజు 31.07.25 గురువారం నాడు తల్లాడ లోని



స్వగృహం నందు రాకేష్ దశదిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల టీ, సీ, సీ సెక్రెటరీ. జి దేవ సహాయం. టీ కృష్ణయ్య. జి వెంకటేష్. కృష్ణయ్య పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ నాయకులు అడప అనిల్ చౌదరి పర్యటన

**తల్లాడ, జులై, 31 (మహా ):** తల్లాడ మండలం,తెలగవరం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న విషయన్ని అడప అనిల్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వారాల అజయ్ నీ పరామర్శించడానికీ వచ్చిన అడపా అనిల్ చౌదరి ఇందులో పాల్గొన్న తోట శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

